బోగస్ ఓటింగ్.. ముగ్గురి అరెస్ట్

వివరాలను వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ నికిత పంత్, దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ బాలస్వామి

మెహిదీపట్నం డిసెంబర్ 1: బోగస్ ఓటింగ్‌కు పాల్పడ్డ ముగ్గురిని హబీబ్‌నగర్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. మెహిదీపట్నంలోని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ నికిత పంత్, దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ బాలస్వామి, ఆసిఫ్‌నగర్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. నాంపల్లికి చెందిన మహ్మద్ జాకీర్(40), మహ్మద్ షాబుద్దీన్(28), విజయనగర్ కాలనీకి చెందిన రితేష్ గుప్తా(38) గురువారం నాంపల్లి ప్రభుత్వ తెలుగు మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నంబర్ 123 సమీపంలో బోగస్ ఓటింగ్‌కు పాల్పడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వేలిపై ఉన్న ఇంక్‌ను తొలగించి.. నకిలీ ఓటరు కార్డులతో బోగస్ ఓట్లు వేయించడానికి వీరు పథకం పన్ని అమలు చేశారు. విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ నికిత పంత్ నేతృత్వంలో పోలీసులు వీరిని పట్టుకున్నారు. విచారణ అనంతరం శుక్రవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి 67 నకిలీ ఓటర్ గుర్తింపు కార్డులు, రెండు కెమికల్ సీసాలు, ఒక మిని ప్రింటింగ్ మెషిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉన్నదని అధికారులు తెలిపారు.

టూరిజం ప్రధాన కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం

కాలిపోయిన విలువైన డాక్యుమెంట్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు

టూరిజం ప్రధాన కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఫర్నీచర్, ఇతర సామగ్రి

హిమాయత్‌నగర్, డిసెంబర్ 1: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టూరిజం ప్రధాన కార్యాలయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. హిమాయత్‌నగర్‌లోని టూరిజం ప్రధాన కార్యాలయం మొదటి అంతస్తులో ఉన్న అడ్మినిస్ట్రేషన్ విభాగంలో శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో కార్యాలయం లోపల దట్టమైన పొగలు వచ్చి.. మంటలు వ్యాపించాయి. మంటలను గమనించిన సెక్యూరిటీ సిబ్బంది నారాయణగూడ పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని.. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో విలువైన డాక్యుమెంట్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఫర్నీచర్ తదితర వస్తువులు కాలిపోయాయి. అదే విధంగా.. మంటలు చెలరేగడంతో కార్యాలయం కింద ఉన్న రెండు ఇన్నోవా కార్లపై అగ్ని కీలలు పడటంతో అవి కూడా కాలిపోయాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. టూరిజం సంస్థ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా.. సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ.టి.నరసింహ, నగర కార్యదర్శి ఎస్.ఛాయదేవి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాద ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అధిక వడ్డీలు ఎరవేసి భారీ మోసం

సినీ నిర్మాత అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): చాక్లెట్ల డిస్ట్రిబ్యూషన్ పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించి.. అధిక లాభాలు ఎరవేసి రెండు తెలుగు రాష్ట్రాలలో రూ.530 కోట్ల మోసానికి పాల్పడిన కేసులో నిందితుడైన సినీ నిర్మాత నారాయణ రావును సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన రాంబాబు, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కృష్ణంరాజు కలిసి తమ వద్ద పెట్టుబడులు పెడితే అధిక లాభాలిస్తామంటూ పలువురిని నమ్మించారు. గొలుసుకట్టు విధానంలో వ్యాపారం చేస్తూ సుమారు 200 మంది నుంచి రూ. 530 కోట్లు వసూలు చేసి, ఈ భారీ మోసానికి పాల్పడ్డ విషయం తెలిసిందే. ఈ కేసులో జరిగిన మోసం నుంచి రక్షించేందుకు నారాయణరావు వీరితో చేతులు కలిపాడని పోలీసుల విచారణలో తేలింది. కేసులు లేకుండా చేయడానికి ఒప్పందం చేసుకొని.. అది సాధ్యం కాకపోవడంతో ఐపీ పెట్టించాడని విచారణలో బయటపడింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన రాంబాబు, కృష్ణంరాజును గత నెలలో అరెస్ట్ చేసిన సీసీఎస్ పోలీసులు.. తాజాగా.. నారాయణరావును అరెస్ట్ చేశారు. ఇదిలా ఉండగా.. నారాయణరావుపై గతంలో కూడా సీసీఎస్‌లో ఓ చీటింగ్ కేసు నమోదై ఉన్నదని పోలీసులు తెలిపారు.

మైనంపల్లిపై కేసు

జవహర్‌నగర్, డిసెంబర్ 1: యాప్రాల్‌లోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరమ్ చంద్‌ను మైనంపల్లి హన్మంతరావు అకారణంగా దూషిస్తూ.. దాడి చేయడంతో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... యాప్రాల్‌లోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఇరు వర్గాల మధ్య మాటా మాట పెరిగి దాడి చేసుకున్నారు. ఈ ఘటనపై కరమ్‌చంద్ ఫిర్యాదు చేయగా.. మైనంపల్లితోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మరో వర్గం కూడా ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

జిల్లాలో తనిఖీలు

రూ.5,225 నగదు సీజ్

సిటీబ్యూరో, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ శుక్రవారం తనిఖీలు చేపట్టగా రూ. 5,225 నగదు పట్టుబడింది. ఇప్పటి వరకు రూ. 87,29,05,225 నగదును సీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 1057 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు.

నాలుగు పతకాలతో మెరిసిన మేకల భాస్కర్ రెడ్డి

జాతీయ క్రీడల్లో నాలుగు పతకాలను సాధించిన మేకల భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న హిమాచల్‌ప్రదేశ్ క్రీడా సంఘం ప్రతినిధులు

హైదరాబాద్ ఆట ప్రతినిధి, డిసెంబర్ 1: జాతీయ క్రీడల్లో నాలుగు పతకాలతో హైదరాబాద్ నాగోల్ బండ్లగూడ గోల్డెన్ లీవ్స్ విల్లాస్‌కు చెందిన మేకల భాస్కర్ రెడ్డి మెరిసారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగిన 9వ జాతీయ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో రెండు బంగారు, రెండు రజిత పతకాలను సాధించారు. పురుషుల అండర్ 45+ విభాగం 200 మీటర్ల పరుగులో ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించగా.. 5కిలో మీటర్ల విభాగంలో మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. రేస్‌వాక్ 5 కిలో మీటర్ల విభాగంలో రజిత పతకం, షార్ట్‌పుట్‌లో రజిత పతకం సాధించారు. దుబాయి, మాల్దీవ్‌లో జరగనున్న అంతర్జాతీయ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్, LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)

రంగారెడ్డి (వెస్ట్) శాఖ

ఇ-వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం, 2002 క్రింద చర/స్థిరాస్తుల అమ్మకం

[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)& 9(1)తో చదువబడు]

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన చర/స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీత/లు మరియు స్యూరిటీ/లు నుండి దిగువ వివరించిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"ఎటువంటి ఆవలంబన లేని"** ప్రాతిపదికన **05-01-2024**న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు స్యూరిటీలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు సెక్యూర్డ్ ఆస్తుల కొరకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత/ హామీదారు	31-10-2023 నాటికి రుణ బకాయి మొత్తం (రూ. లక్షలలో)	ఆస్తి /వివరణ	డిమాండ్ నోటీస్ తేది	స్వాధీనతా తేది	రిజర్వు ధర (రూ. లక్షలలో)	బయానా (రూ. లక్షలలో)	బిడ్ గుణకాల మొత్తం
రుణగ్రహీత: M/s. అన్నదాత ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దానిని ఏకైక ప్రొపయిటర్: శ్రీ కనకం శివ శంకర్, షాప్ నెం. 2/2/288, గ్రౌండ్ ఫ్లోర్ (సగం పోర్షన్), కొడంగల్ రోడ్, తాండూర్, వికారాబాద్ జిల్లా-501 141. **స్యూరిటీ: శ్రీ కనకం శివ శంకర్,** తండ్రి: చంద్రశేఖర్, 8-6-73, హనుమాన్ స్ట్రీట్, తాండూర్, రంగారెడ్డి, తెలంగాణ-501 144.	123.81	(a) హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 32 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమితోపాటు కామన్ ఏరియాలతో సహా 1300 చ.అడుగుల విస్తీర్ణం, "శ్రీ సాయి లలిత ఆండాల్ కమర్షియల్ కాంప్లెక్స్" నాలుగవ అంతస్తులో **ఆఫీస్ స్పేస్ నెం. 401**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఆఫీస్ స్పేస్ నెం. 403, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: లిఫ్ట్/స్టెయిర్‌కేస్ మరియు ఆఫీస్ స్పేస్ నెం. 402. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భవనం, దక్షిణం: 12 అడుగుల లేన్, తూర్పు: 60 అడుగుల మెయిన్ రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి.	22.08.2019	02.03.2020	73.84	9.23	0.50
		(b) హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 23 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్యవాటా భూమితోపాటు కామన్ ఏరియాలతోసహా 900 చ.అడుగుల విస్తీర్ణం, "శ్రీ సాయి లలిత ఆండాల్ కమర్షియల్ కాంప్లెక్స్" నాలుగవ అంతస్తులో **ఆఫీస్ స్పేస్ నెం. 402**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఆఫీస్ స్పేస్ నెం. 404, దక్షిణం: ఖాళీ, తూర్పు: లిఫ్ట్/స్టెయిర్‌కేస్ మరియు ఆఫీస్ స్పేస్ నెం. 401, పడమర: పొరుగువారి ఆస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భవనం, దక్షిణం: 12 అడుగుల లేన్, తూర్పు: 60 అడుగుల మెయిన్ రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి.	22.08.2019	02.03.2020	51.12	6.40	0.50
		(c) హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527, 527/1, 527/2 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 35 చ.గజాల అవిభాజ్యవాటా భూమితోపాటు కామన్ ఏరియాలతోసహా 1400 చ.అడుగుల విస్తీర్ణం,"శ్రీ సాయి లలిత ఆండాల్ కమర్షియల్ కాంప్లెక్స్" నాలుగవ అంతస్తులో **ఆఫీస్ స్పేస్ నెం. 404**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: ఫ్లాట్ నెం. 401 మరియు 402, లిఫ్ట్/స్టెయిర్‌కేస్, తూర్పు: ఆఫీస్ స్పేస్ నెం. 403, పడమర: పొరుగువారి ఆస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: 15 అడుగుల రోడ్, తూర్పు: 60 అడుగుల రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి.	22.08.2019	02.03.2020	79.52	10.00	0.50
స్యూరిటీ: శ్రీ కనకం శివ శంకర్, తండ్రి: చంద్రశేఖర్, 8-6-73, హనుమాన్ స్ట్రీట్, తాండూర్, రంగారెడ్డి, తెలంగాణ-501 144.		రంగారెడ్డి జిల్లా, తాండూర్ మున్సిపాలిటీ, షాహీపూర్ వద్ద గల 3 పాలిషింగ్ మెషీన్లు మరియు ఒక కటింగ్ మెషీన్‌తో RCC రూఫ్‌తో 855 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన షాహీపూర్ యొక్క సర్వే నెం. 84/Eలో 726 చ.గజాల విస్తీర్ణం, లేబర్ రూములతో పాలిషింగ్ షెడ్ యావత్తులో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్ మరియు సరిహద్దులు: ఉత్తరం: సీతారామయ్య ప్లాట్, దక్షిణం: శెరి 2-0 & సర్వే నెం. 84/Eలో భూమి, తూర్పు: సర్వే నెం. 84/Eలో మిగిలిన భూమి మరియు పడమర: కొడంగల్ నుండి తాండూర్ రోడ్.	22.08.2019	02.03.2020	145.20	18.15	1.00

అమ్మకం నిర్ణయం గౌరవనీయ DRT, హైదరాబాద్ సమక్షంలో పెండింగ్‌లో ఉన్న S.A.No.63/2023లో తుది ఫలితానికి లోబడి ఉంటుంది.

ఇ-వేలం తేదీ & సమయం: ఇ-వేలం **05-01-2024**న **ఉ॥ 11.00 గం. నుండి మ॥ 12.45 గం. వరకు** 5 నిమిషాల సమయంగల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో పోర్టల్: **https://www.bankauctions.in** ద్వారా జరుగుతుంది.

వేలంలో పాల్గొనుటకు మరియు తమ బిడ్లను దాఖలు చేయుటకు ముందు వెబ్ పోర్టల్స్: **http://esfc.telangana.gov.in** మరియు **https://bankauctions.in**లో లభించే ఇ-వేలం సవివరమైన నియమ నిబంధనలను చూడవలసిందిగా కాగోరు బిడ్డర్లు సూచించబడుతున్నారు. ప్రతి టెండరుదారు అమ్మకం కొరకు నియమ నిబంధనలను అంగీకరించినట్లుగా భావించబడతారు.

బయానాను దిగువ ఖాతా: కెనరా బ్యాంక్, అబిడ్ రోడ్ శాఖ, అకౌంట్ నెం. 30291010002190 (IFSC కోడ్: CNRB0013029)లో NEFT/RTGS ద్వారా చెల్లించాలి. బయానాతోపాటు టెండరు ఫారం స్వీకరణకు ఆఖరి తేదీ: 03-01-2024న సా॥ 5.00 గం.

ఇ-వేలం టెండరు ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ **https://esfc.telangana.gov.in** మరియు **https://bankauctions.in**లో లభిస్తుంది. ఏవేని తదుపరి వివరాలు/స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారిని **మొబైల్ నెం: 9959100428**పై సంప్రదించవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-11-2023

సం/- అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
రంగారెడ్డి (వెస్ట్) శాఖ

5-9-194, చిరాగ్ అలీ లేన్, P.B. No: 165, హైదరాబాద్-500 001.
9866512501, 040 – 23201646, 23202550, 23202551, Fax :(040)-23202972
e-mail: rrw-general@tgsfc.in